# COMMUNIST PARTY OF INDIA (MARXIST)
# ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamlavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గారికి,** **విజయవాడ,**
గౌరవ ముఖ్యమంత్రి, **తేదీ : 20 అక్టోబర్, 2020.**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
వెలగపూడి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రిగారికి, సాంఘిక సంక్షేమ మంత్రి గారికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. – **జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**ఆర్యా!**

**విషయం : గుంటూరు జిల్లా, దుగ్గిరాల మండలం చిలువూరు గ్రామంలోని మాదిగ పల్లెకు స్మశాన స్థలం కేటాయించాలని కోరుతూ...**

గుంటూరు జిల్లా, దుగ్గిరాల మండలం, చిలువూరు గ్రామంలోని మాదిగపల్లె దళితవాడలోని 7 వందల కుటుంబాలు దశాబ్దాల తరబడి స్మశాన స్థలం సమస్యతో సతమతమవుతున్నారు. ప్రస్తుతం వున్న స్మశానం ఏనాడో నిండిపోవడంతో శవాలపైన శవాలను పూడ్చి పెట్టాల్సి వస్తున్నది. పైగా స్మశానానికి దారి కూడా లేదు. వర్షాకాలంలో శవాలను ఖననం చేయాలంటే నరక యాతన పడుతున్నారు. కొత్తగా స్థలం కేటాయించాలని ఈ పల్లెకు చెందిన దళితులు ఏళ్ళ తరబడి అధికారుల చుట్టూ తిరిగినా సమస్య పరిష్కారం కాలేదు.

తమరు తక్షణమే జోక్యం చేసుకొని చిలువూరు మాదిగపల్లెకు స్మశాన స్థలాన్ని కేటాయించి, దశాబ్దాల తరబడి దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

**అభివందనములతో...**

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి